క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో సరస్వతి పూజ



హాల్ టికెట్లు పంపిణీ చేస్తున్న హెచ్ఎం సిద్దారెడ్డి

గాండ్లపెంట: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు బుధవారం భక్తిశ్రద్ధలతో సరస్వతి పూజ చేశారు. చదువుల తల్లి పాదాల చెంత హాల్‌టికెట్లు ఉంచి.. మంచి మార్కులతో ఉత్తీర్ణులయ్యేలా చూడాలని కోరుకున్నారు. అనంతరం హెచ్ఎం సిద్దారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మంచి మార్కులతో జిల్లాస్థాయిలో రాణించాలని ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ముంతాజ్ అలీ, విశ్వనాథరెడ్డి, పలువురు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

టీకాలు తప్పనిసరి



చిన్నారులకు టీకాలు వేస్తున్న దృశ్యం

తాడిమర్రి: చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించాలని పీహెచ్ఎన్ లక్ష్మీదేవి సూచించారు. బుధవారం తాడిమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎం కోమలి ఆధ్వర్యంలో చేపట్టిన వ్యాధి నిరోధక టీకాల పంపిణీ కార్యక్రమాన్ని ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీహెచ్ఎన్ మాట్లాడుతూ మండలంలోని అన్ని విలేజ్ క్లినిక్‌లలో బుధవారం, శనివారం ఐదేళ్ల వయసులోపు చిన్నారులకు టీకాలు వేస్తామన్నారు. బుధవారం తాడిమర్రి, పిన్నదరి, పెద్దకోట్ల, కునుకుంట్ల, ఎం.అగ్రహారం, నార్శింపల్లి, దాడితోట, చిల్లవారిపల్లి తదితర గ్రామాల్లోని విలేజ్ క్లినిక్‌లలో చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు వేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు కృష్ణమ్మ, సుగుణ, లక్ష్మీకాంతమ్మ, ఆరోగ్య కార్యకర్తలు హర్షవర్ధన్‌రెడ్డి, రంగనాయకులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

హుండీ కానుకల లెక్కింపు

కదిరి అర్బన్: యర్రదొడ్డి గంగమ్మ ఆలయంలో బుధవారం హుండీ కానుకలు లెక్కించారు. రూ.2,98,395 ఆదాయం వచ్చినట్లు ఈఓ రవీంద్రరాజు తెలిపారు. కార్యక్రమంలో దేవదాయ తనిఖీ అధికారి ప్రసాద్, మాజీ సర్పంచ్ కృపేంద్రరెడ్డి పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి పంపిణీ



విద్యాసామగ్రితో పదవ తరగతి విద్యార్థినులు

బత్తలపల్లి: ఉపాధ్యాయులు విధులు నిర్వర్తించే చోట సహాయం చేయడం, పాఠశాలను అభివృద్ధి చేయడం, విద్యార్థులకు తోడ్పాటు అందించడం చూస్తుంటాం. అయితే ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయురాలు మారుతి తాను పాఠాలు బోధించిన పాఠశాల, విద్యార్థులపై మమకారాన్ని నేటికీ కనబరుస్తున్నారు. తన వంతుగా రూ.10వేలు విలువ చేసే పరీక్షా సామగ్రిని బత్తలపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు అందజేశారు. బుధవారం పదో తరగతి విద్యార్థినుల మధ్య పురోహితులతో ఘనంగా సరస్వతి పూజ నిర్వహించారు.

32 మందికి ఉద్యోగాలు

ధర్మవరం అర్బన్: పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో బుధవారం జాబ్‌మేళా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్‌మేళాకు 56 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఐదు కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించి 32 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేశారని ప్రిన్సిపాల్ సురేష్‌బాబు తెలిపారు. కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ అధికారి తేజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గడ్డి వామి దగ్ధం

నల్లచెరువు: నీలవాండ్లపల్లిలో జరిగిన అగ్ని ప్రమాదంలో గడ్డి వామి దగ్ధమైంది. రైతు నాగరాజు గొర్రెల మేత కోసం కొనుగోలు చేసిన ఐదు ట్రాక్టర్ల వేరుశనగ గడ్డిని గ్రామ సమీపంలో వామి వేశాడు. బుధవారం సాయంత్రం గుర్తుతెలియని వ్యక్తులు సమీపంలో నిప్పంటించడంతో మంటలు కాస్తా గడ్డివామికి వ్యాపించాయి. దాదాపు రూ.1.5 లక్షల నష్టం వాటిల్లిందని బాధిత రైతు నాగరాజు తెలిపాడు.

వృద్ధులకు అన్నదానం



వృద్ధులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

బత్తలపల్లి: సంజీవపురం గ్రామానికి చెందిన ముళ్లగూరు ఆదిశేషయ్య, గాయత్రి దంపతుల కుమారుడు ముళ్లగూరు సాయివిశ్వజిత్ జన్మదినం సందర్భంగా బుధవారం ధర్మవరం మండలం గోట్లూరు సమీపంలోని వృద్ధుల అనాథాశ్రమంలో అన్నదానం చేశారు. తల్లిదండ్రులు నేరుగా హాజరుకాకపోయినా శ్రేయోభిలాషుల ద్వారా కార్యక్రమం చేయించారని ఆశ్రమ నిర్వాహకులు ప్రఫుల్ల చంద్ర తెలిపారు.

ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం

- ఘనంగా వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం
- పార్టీ జెండా ఆవిష్కరణ.. కేక్ కటింగ్‌తో సంబరాలు



వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ధర్మవరంలో జెండా ఎగురవేస్తున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



కదిరిలో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరిస్తున్న సమన్వయకర్త మక్బూల్ అహ్మద్

కదిరిటౌన్/ తనకల్లు/ గాండ్లపెంట/నల్లచెరువు/ ధర్మవరం: ప్రజా సమస్యల పరిష్కారం కోసం వైఎస్సార్‌సీపీ రాజీలేని పోరాటం చేస్తుందని నాయకులు పేర్కొన్నారు. బుధవారం వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం కదిరి, ధర్మవరం, పుట్టపర్తి, రాప్తాడు నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. కదిరిలో నియోజకవర్గ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్ వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్‌కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. జైజగన్ నినాదాలతో హోరెత్తించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్ర భాస్కర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పూల శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్‌చాంద్‌బాషా, లీగల్‌సెల్ జోనల్ ఇన్‌చార్జ్ లింగాల లోకేశ్వరరెడ్డి, పట్టణ అధ్యక్షుడు షేక్ బాబ్జాన్, కన్వీనర్లు మణికంఠనాయక్, రవికుమార్, రవీంద్రనాథ్‌రెడ్డి, రంగారెడ్డి, ఫయాజ్, అశోక్‌వర్ధన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, ఎంపీపీలు, జెడ్పీటీసీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

- తనకల్లులో దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద మండల కన్వీనర్ అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. మహిళా కన్వీనర్ విజయలక్ష్మీ, ఎంపీటీసీ హిమధర్‌రెడ్డి, నాయకులు దేశాయి సంజీవరెడ్డి, కొండా మల్లికార్జున, బీఎస్ కలాం, భాస్కర్‌రెడ్డి, నరేంద్ర, ముస్తఫా, రెడ్డిపీరా, పూల శంకర్, బీఎస్ నిజాం, బాబ్‌జాన్, సూరి, శంకర్‌రెడ్డి, వినోద్‌కుమార్, బయారెడ్డి, లక్ష్మీరెడ్డి, షామీర్, అబ్దుల్, మహమ్మద్ గౌస్, ఆదినారాయణ, రమణారెడ్డి, ఆనందరెడ్డి, రెడ్డెప్పరెడ్డి, డీలర్ నరసింహులు, రమేష్‌నాయక్, ఈశ్వర్‌రెడ్డి, కుమార్, వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.
- గాండ్లపెంటలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించి, వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ మండల కన్వీనర్ గజ్జలరవీంద్రారెడ్డి, మాజీ జెడ్పీటీసీ భాస్కర్‌రెడ్డి, నాయకులు ఇక్బాల్, ఫారుక్, మైనుద్దీన్, నాగరాజు, ఆంజనేయులునాయక్, కటారుపల్లి క్రాస్ రవీంద్రారెడ్డి, ఫక్రుద్దీన్, బాలకృష్ణనాయక్, మహమ్మద్‌అలీ, ఇలియాజ్, ప్రభాకర్‌రెడ్డి, శేఖరరెడ్డి, ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.
- నల్లచెరువు మండల వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ 15వ ఆవిర్భావ దినోత్సవాన్ని నాయకులు, కార్యకర్తలు బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని వైఎస్సార్ సర్కిల్ వద్ద మండల కన్వీనర్ మొండెం రవికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సర్పంచులు, ఎంపీటీసీలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండా ఆవిష్కరించారు.
- ప్రజల సంక్షేమమే అజెండాగా వైఎస్సార్‌సీపీ అహర్నిశలు పని చేస్తోందని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ ధర్మవరం నియోజకవర్గ సమన్వయకర్త కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ధర్మవరంలోని కేతిరెడ్డి క్యాంప్ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యకర్తలతో కలసి కేతిరెడ్డి పార్టీ జెండా ఎగురవేశారు.

చెన్నేకొత్తపల్లి: మండల వ్యాప్తంగా బుధవారం వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ప్యాదిండి, చెన్నేకొత్తపల్లి గ్రామాల్లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పార్టీ జెండాను ఆవిష్కరించారు.
అనంతరం పుటపర్తిలో జరిగిన యువత పోరుకు తరలివెళ్లారు. కార్యక్రమంలో నరసింహారెడ్డి, ఆదిరెడ్డి, లింగారెడ్డి, నరసింహులు, కృష్ణమూర్తి, దిలీప్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, బయన్న, కవిత, విజయమ్మ, రజని తదితరులు పాల్గొన్నారు.



చెన్నేకొత్తపల్లి మండలం ప్యాదిండిలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం



తనకల్లులో డాక్టర్ వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



గాండ్లపెంటలో పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న నాయకులు



నల్లచెరువులో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

దాడి ఘటనపై ఫిర్యాదు

కదిరి అర్బన్: తన అక్క ఆదిలక్ష్మిని బూరుగుపల్లికి చెందిన నరసింహులు, అతని కుటుంబ సభ్యులు గంగరాజు, వినోద్, ఆనంద్ దాడిచేసి గాయపరిచారని అదే గ్రామానికి చెందిన వేపరాల ఎర్రదొడ్డి అనే వ్యక్తి బుధవారం కదిరి రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఆవుకు గడ్డి వేసే విషయంలో ఈ ఇరు వర్గాల మధ్య గొడవ జరినట్లు పేర్కొన్నారు.

మంచి ఉత్తీర్ణత సాధించాలి

ఎన్‌పీకుంట: పదో తరగతి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించాలని వక్తలు ఆకాంక్షించారు. మండల కేంద్రంలోని కేజీబీవీతో పాటు టీఎస్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు బుధవారం బీజేపీ కిసాన్‌మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సమీవుల్లా పరీక్షల కిట్ అందజేశారు.

నాటుసారాతో అనర్థాలు



నాటుసారా అనర్థాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ముదిగుబ్బ: నాటుసారా తాగడం వల్ల కలిగే అనర్థాలపై ఎక్సైజ్ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. బుధవారం బుధవారం మండల పరిధిలోని ఆడవి బ్రాహ్మణపల్లి తండా, టీఎన్ పాళ్యం, రాళ్లనంతపురం గ్రామాల్లో పుట్టపర్తి అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ నరసింహులు, ధర్మవరం ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ చంద్రమణి ఆధ్వర్యంలో 'నవోదయం 2.0' పేరిట అవగాహనా సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటుసారా తాగడం వల్ల కలిగే దుష్పరిణామాలు, నాటుసారా క్రయ, విక్రయాలు చేసే వారిపై తీసుకునే చర్యల గురించి వివరించారు. కార్యక్రమంలో సబ్ ఇన్‌స్పెక్టర్ చాంద్‌బాషా, నాగరాజు, వీఆర్‌ఓలు, వీఆర్‌ఏలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రీ సర్వే పూర్తి చేయండి

ముదిగుబ్బ: మండలంలో భూముల రీ సర్వే ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని ఆర్డీఓ మహేష్ రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం మండల పరిధిలోని మల్లేపల్లి, సంకేపల్లి, మర్తాడు గ్రామాల్లో జరుగుతున్న రీ సర్వే పనులను ఆర్డీఓ తనిఖీ చేశారు. సంకేపల్లిలో రైతుల నుంచి వచ్చిన అర్జీలను పరిశీలించారు. మర్తాడు క్వారీ వద్ద సర్వే నంబర్ 412, 413, 414 భూములను ఆయన పరిశీలించారు.

యువత జీవితాలతో చెలగాటం వద్దు



బత్తలపల్లిలో యువత పోరు ర్యాలీ



తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డితో కలసి యువత పోరులో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు

- యువత పోరుకు తరలిన నాయకులు

ధర్మవరం/ కదిరిటౌన్/ తనకల్లు/ బత్తలపల్లి/ నల్లచెరువు/ ముదిగుబ్బ: ఎన్నికల హామీలు అమలు చేయకుండా విద్యార్థి–యువత జీవితాలతో కూటమి ప్రభుత్వం చెలగాటం ఆడటం తగదన్నారు. ఉద్యోగాల భర్తీ లేదా నిరుద్యోగ భృతి అమలు చేయాలని, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ పుట్టపర్తిలో చేపట్టిన 'యువత పోరు'కు ధర్మవరం, కదిరి, పుట్టపర్తి, రాప్తాడు నియోజకవర్గాల నుంచి వైఎస్సార్‌సీపీ, విద్యార్థి విభాగం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా కదిలారు. ద్విచక్రవాహనాలు, ప్రత్యేక వాహనాల ద్వారా తరలివెళ్లారు.
= ధర్మవరం నియోజకవర్గంలోని ధర్మవరం, తాడిమర్రి, బత్తలపల్లి, ముదిగుబ్బ మండలాలకు చెందిన కార్యకర్తలు, అభిమానులు, ప్రజలందరు స్వచ్ఛందంగా తరలివచ్చి 'యువత పోరు' ర్యాలీని విజయవంతం చేశారని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

- కదిరిలో సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పుట్టపర్తికి తరలివెళ్లారు.
- తనకల్లులో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన అనంతరం జిల్లా కేంద్రానికి తరలివెళ్లారు. పార్టీ మహిళా కన్వీనర్ విజయలక్ష్మి, ఎంపీటీసీ హిమధర్‌రెడ్డి, నాయకులు దేశాయి సంజీవరెడ్డి, కొండా మల్లికార్జున, బీఎస్ కలాం, భాస్కర్‌రెడ్డి, నరేంద్ర, ముస్తఫా, రెడ్డిపీరా, పూల శంకర్, బీఎస్ నిజాం, బాబ్‌జాన్, సూరి, శంకర్‌రెడ్డి, వినోద్‌కుమార్, బయారెడ్డి, లక్ష్మిరెడ్డి, షామీర్, అబ్దుల్, మహమ్మద్ గౌస్, ఆదినారాయణ, రమణారెడ్డి, ఆనందరెడ్డి, రెడ్డెప్పరెడ్డి, డీలర్ నరసింహులు, రమేష్‌నాయక్, ఈశ్వర్‌రెడ్డి, కుమార్, వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.
- వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యవర్గసభ్యులు కమతం ఈశ్వరయ్య, జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కోటి సురేష్, మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, మాజీ మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పుట్టపర్తికి తరలివెళ్లారు. కార్యక్రమంలో సర్పంచులు సానే జయచంద్రారెడ్డి, అక్కిం దామోదర్, ఎంపీటీసీ సభ్యులు తొప్పెట ఆంజనేయులు, నాయకులు ముష్టూరు నరసింహారెడ్డి, రాఘవంపల్లి గోపీ, సి.వెంకటరెడ్డి, చల్లా క్రిష్ణమనాయుడు, బండి నాగభూషణ, మాలగుండ్లా శ్రీనివాసులు, రాంభూపాల్‌రెడ్డి, వడ్డె వెంకటరాముడు, ఈడిగ కాశప్ప, అక్కిం ముసలప్ప, సాకే సురేష్, మండల నారాయణ, చెడిపోతుల సోముశేఖర్, మండల నరసింహులు పాల్గొన్నారు.



ముదిగుబ్బ నుంచి బయల్దేరిన వైఎస్సార్‌సీపీ నాయకులు

- నల్లచెరువు మండల కన్వీనర్ మొండెం రవికుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు 'యువత పోరు'లో పాల్గొనేందుకు పుట్టపర్తికి తరలివెళ్లారు.
- ముదిగుబ్బ నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థుల తల్లిదండ్రులు యువత పోరు కార్యక్రమంలో పాల్గొనేందుకు పుట్టపర్తికి తరలివెళ్లారు. సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఇందుకూరి నారాయణరెడ్డి, కన్వీనర్ సీవీ నారాయణరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి భాస్కర్, నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, చంద్రాయుడు, రామ్మోహన్‌రెడ్డి, పరందామరెడ్డి, మునిచంద్ర, మహేష్, లక్ష్మిదేవి, పార్వతి తదితరులు పుట్టపర్తికి వెళ్లిన వారిలో ఉన్నారు.

కనగానపల్లి: వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు బుధవారం జిల్లా కేంద్రం పుట్టపర్తిలో చేపట్టిన యువత పోరు కార్యక్రమానికి రాప్తాడు నియోజక వర్గం నుంచి యువతీ, యువకులతో పాటు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. పార్టీ నియోజక ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి వందల సంఖ్యలో వాహనాలు వెళ్లాయి. ముఖ్యంగా కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి, రామగిరి మండలాల నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన విభాగం నాయకులు, కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు గంగుల సుధీర్‌రెడ్డి, కనగానపల్లి, రామగిరి, చెన్నేకొత్తపల్లి మండలాలకు చెందిన పలువురు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడలూ అవసరమే



బహుమతులు ప్రదానం చేస్తున్న డీఎస్పీ విజయకుమార్, ఏజీఎం సుబ్బారెడ్డి

పుట్టపర్తి టౌన్: విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా అవసరమని పుట్టపర్తి డీఎస్పీ విజయకుమార్, చైతన్య విద్యాసంస్థల ఏజీఎం సుబ్బారెడ్డి పేర్కొన్నారు. బుధవారం కొత్తచెరువు శ్రీచైతన్య పాఠశాలలో డాక్టర్ బీఎస్‌రావ్ మెమోరియల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. డీఎస్పీ, ఏజీఎం ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి స్పోర్ట్స్ మీట్ ప్రారంభించారు. మూడు వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బీఎస్ రావ్ శ్రీచైతన్య పాఠశాలలు స్థాపించడం ద్వారా ఎంతో మంది ఇంజినీర్లు, డాక్టర్లు అయ్యారన్నారు. ఎంతో మంది నిరుద్యోగులకు ఉపాధి దొరికిందన్నారు. ఆయన మరణానంతరం గుర్తుగా ఆయన పేరు మీద స్పోర్ట్స్ మీట్ నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాలకృష్ణ, మోహన్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్, రోహిణి, కోఆర్డినేటర్లు ఇర్షాద్, అనిత, సబిత, ఏఓలు నాగరాజు, ప్రభాకర్‌రెడ్డి, పీఈటీలు నరేంద్ర, కవిత, ఆదినారాయణ పాల్గొన్నారు.

నడింపల్లిలో 'పల్లె నిద్ర'



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సీఐ నిరంజన్‌రెడ్డి

కదిరి అర్బన్: నడింపల్లిలో బుధవారం రూరల్ అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్ సీఐ నిరంజన్‌రెడ్డి తన సిబ్బందితో కలిసి 'పల్లె నిద్ర' నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. సైబర్ మోసాలు, మిస్సింగ్ కేసులు, రోడ్డు భద్రత, మహిళల భద్రత, చైన్ స్నాచింగ్ తదితర అంశాల గురించి వివరించారు.

కాటికోటేశ్వర బ్రహ్మోత్సవాలు ప్రారంభం





పూజలందుకుంటున్న కాటికోటేశ్వరుడు, పూజలు నిర్వహిస్తున్న ఆలయ కమిటీ చైర్మన్, గ్రామపెద్దలు

బత్తలపల్లి: కాటికోటేశ్వరుని బ్రహ్మోత్సవాలు బుధవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. సుప్రభాత సేవలతో స్వామిని మేల్కొలిపి నిత్యకట్ల కైంకర్య సేవలను వేదపండితులు ధనుంజయశర్మ నిర్వహించారు. కాటికోటేశ్వరున్ని సుగంధ ద్రవ్యాలతో శుద్ధి చేశారు. ఈ కార్యక్రమాలను ఆలయ కమిటీ చైర్మన్ సుధాకరరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. కాటికోటేశ్వర క్షేత్రంలో కేటాయించిన స్థలాల్లో వ్యాపారులు దుకాణాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. ఎండ వేడిమి నుంచి ఉపశమనానికి షామియానాలు వేస్తున్నారు. స్వామి ప్రభను ఉంచడానికి ఏర్పాట్లు చేస్తుండడంతో బ్రహ్మోత్సవాల సందడి మొదలైంది. అనంతరం మూలవిరాట్‌కు పూజలు నిర్వహించారు. గ్రామంలోని కాటమయ్య స్వామిని పెళ్లి కొడుకును చేసి ఊరేగించారు. కార్యక్రమంలో ముష్టూరు నరసింహారెడ్డి, నిరంజన్‌రెడ్డి, లింగారెడ్డి, రవీంద్రారెడ్డి, మల్లికార్జునరెడ్డి, పాటిల్ ఓబిరెడ్డి, నరసింహారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, పీసీ రెడ్డి, ఆలయ అర్చకులతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

మామిడి తోటలను సంరక్షించుకోండి



గాండ్లపెంట: మామిడి తోటలను నీటి తడులతో సంరక్షించుకోవాలని, అదే సమయంలో ఎరువులు వాడితే పూత పిందెగా మారుతుందని మండల ఉద్యానవనశాఖ అధికారి ప్రతాపరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. తామర, రసం పీల్చే పురుగుల నివారణకు మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలని మామిడి రైతులకు సూచించారు. ఉష్ణోగ్రత పెరుగుతున్నందున నీటి తడులను ఇచ్చి తగు మోతాదులో నత్రజని, భాస్వరం, పొటాష్ ఎరువులను వాడాలని తెలిపారు. రసం పీల్చుపురుగు, తామర నివారణకు ఎకరాకు 40 నుంచి 50 నీలి లేదా తెలుపు జిగురు అట్టలను ఏర్పాటు చేయాలని, వేపనూనే 2 ఎంఎల్ నుంచి 3 ఎంఎల్ లీటరు వేపనూనెకు కలిపి పిచికారి చేయాలని, వెనులుబాటున్న రైతులు 5 గ్రాముల బవేరియా బసియానా లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. వీటి వల్ల తామర అదుపులోకి రాకపోతే చివరగా 2 ఎంఎల్ పిప్రానిల్ లేదా 0.3 ఎంఎల్ ఇమిడాక్లోప్రిడ్ లేదా 0.3 గ్రాములు థయామిథాక్సమ్ లీటరు నీటికి కలిపి మూడు దఫాలుగా పిచికారీ చేసుకుంటే ఫలితం ఉంటుందని వివరించారు. రైతులు పై విషయాలను గమనించి మామిడితోటల సస్య రక్షణకు చర్యలు చేపట్టాలని సూచించారు.

దుస్తులు, విద్యాసామగ్రి వితరణ



దుస్తులు, విద్యా సామగ్రి అందిస్తున్న దాతలు

పుట్టపర్తి: బుక్కపట్నం మండలం సిద్దరాంపురం ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం పలువురు దుస్తులు, విద్యా సామగ్రి వితరణ చేశారు. పూర్వ విద్యార్థులు లక్ష్మీనారాయణ రూ.12వేలు, చెన్నకృష్టారెడ్డి రూ.10వేలు, కృష్టారెడ్డి రూ.5 వేలు, సుధాకర్‌రెడ్డి రూ.5 వేలు పోగు చేసుకుని 79 మంది విద్యార్థులకు దుస్తులు సమకూర్చారు. ఇక వివేకానంద ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యాసామగ్రిని వితరణ చేశారు. బుధవారం సరస్వతి పూజ సందర్భంగా హెచ్ఎం శ్రీకాంత్‌ను కలిసి విద్యార్థులకు దుస్తులు, విద్యాసామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులతో పాటు ఫౌండేషన్ ప్రతినిధి రాజు తదితరులు పాల్గొన్నారు.

పెన్నుల అందజేత

నల్లమాడ: దొన్నికోట ఉన్నత పాఠశాలలో 20 మంది పదో తరగతి విద్యార్థులకు వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటశివనాయుడు, రామకృష్ణనాయుడు బుధవారం పెన్నులు అందజేశారు. పరీక్షలు బాగా రాయాలని సూచించారు.